నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# మహబూబాబాద్

సోమవారం 20 నవంబర్ 2023 | MONDAY, NOVEMBER 20, 2023 | MAHABUBABAD | పేజీలు PAGES : 12



ఇల్లెందు రోడ్ షోలో మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్, చిత్రంలో అభ్యర్థి హరిప్రియ, ఎంపీ కవిత

# కేసీఆర్ తెలంగాణ గొంతుక

**ఆయన సెంచరీ కొట్టాలంటే ఇల్లెందులో హరిప్రియ గెలవాలి**

ఉద్యమనేత, సీఎం కేసీఆర్ తెలంగాణ గొంతుక అని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన ఆదివారం ఇల్లెందు పట్టణంలో బీఆర్ఎస్ అభ్యర్థి హరిప్రియతో కలిసి రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ నాయకత్వంలో మూడోసారి ప్రభుత్వ ఏర్పాటు తథ్యమని, ఆయన సెంచరీ కొట్టాలంటే ఇక్కడ హరిప్రియ గెలవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో రెండుసార్లు బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చినా ఇల్లెందులో ప్రతిపక్షమే గెలిచిందని, ఈ సారి మాత్రం పరిస్థితి మారిందన్నారు. ప్రభుత్వ ఏర్పాటులో ఇల్లెందు నియోజకవర్గం పాత్ర కీలకమని సీఎం అంటున్నారని, అది జరగాలంటే ఈ నెల 30న ఇల్లెందులో హరిప్రియ అత్యధిక మెజార్టీతో గెలవాలని అన్నారు. ఏజెన్సీలోని గిరిజనేతరుల పోడు భూములకు పట్టాలివ్వడానికి కేంద్రం అడ్డుపడుతున్నదని, పార్లమెంట్ ఎన్నికల తర్వాత మోదీని పక్కకు జరిపి అవి కూడా ఇస్తామని హామీ ఇచ్చారు. రాష్టంలో, దేశంలో కాంగ్రెస్‌కు 11 సార్లు అవకాశం ఇస్తే ప్రజలకు ఏమీ చేయలేకపోయిందని, ఇప్పుడు మళ్లీ అవకాశమిస్తే పంటికి అంటకుండానే మనల్ని మింగుతుందని, అప్రమత్తంగా ఉండాలన్నారు. **- ఇల్లెందు, నవంబర్ 19**

- 11 సార్లు అవకాశం ఇచ్చినా కాంగ్రెస్ ఏమీ చెయ్యలే..
- ఆ పార్టీని మరోసారి నమ్మి మోసపోవద్దు
- తెగువ గల తెలంగాణ బిడ్డ.. నా చెల్లెలు హరిప్రియ
- ఖమ్మం జిల్లాలో సింహభాగం సీట్లు సాధించాలి
- ఇల్లెందు రోడ్‌షోలో మంత్రి కేటీఆర్

3



ఇల్లెందు పట్టణంలో రోడ్ షోకు హాజరైన జనం



తొర్రూరులోని యతిరాజారావు పార్క్ ఆవరణలో మార్నింగ్ వాకర్స్‌తో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

# అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

- బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించండి
- పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి
- వేకువజామునే తొర్రూరులో మార్నింగ్ వాకర్స్‌తో చిట్‌చాట్
- టీ తయారు చేసి విక్రయిస్తూ సందడి.. బైక్‌పై తిరుగుతూ ఎన్నికల ప్రచారం

12లో



మేచరాజుపల్లిలో ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్

# వలస పార్టీలను నమ్మొద్దు

- కాంగ్రెస్‌కు ఓటేస్తే మనకూ కర్ణాటక దుస్థితే..
- ఒక్క హామీనీ నెరవేర్చని బీజేపీకి ఓటడిగే హక్కులేదు
- బీఆర్ఎస్ పాలనలో దేశంలోనే నంబర్‌వన్‌గా తెలంగాణ
- నియోజకవర్గ అభివృద్ధి నా బాధ్యత.. ఆదరించడం మీ బాధ్యత
- బీఆర్ఎస్ మహబూబాబాద్ అభ్యర్థి, ఎమ్మెల్యే శంకర్‌నాయక్

12



ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రెడ్యానాయక్

# నాన్ లోకల్ వ్యక్తులకు స్థానం లేదు

12

- డోర్నకల్‌ను అభివృద్ధిలో ముందుంచా..
- మరోసారి ఆశీర్వదిస్తే మీ రుణం తీర్చుకుంటా..
- కాంగ్రెస్‌కు ఓటేస్తే కష్టాలను కొనితెచ్చుకునుడే..
- ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్



మంగపేట మండలంలో నిర్వహించిన ప్రచారంలో మాట్లాడుతున్న ములుగు అభ్యర్థి నాగజ్యోతి

# డబ్బు సంచులు కాదు.. ప్రజా సంక్షేమమే లక్ష్యం

- ములుగు అభివృద్ధికి అడ్డంకిగా ఉన్న కాంగ్రెస్‌ను భూస్థాపితం చేయాలి
- బీఆర్ఎస్ ప్రభుత్వంలో రూ.400కే గ్యాస్ సిలిండర్
- పేదలకు పక్కా ఇండ్లు కట్టించాకే నేను ఇల్లు కట్టుకుంటా
- బీఆర్ఎస్ ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి

12